# కేటుకు

కెబువశి

ఈతనార చేతుల్లోకి తీసుకొని కత్తితో చీల్చుతూ దాంతాడు పేనుతున్నాడు బుచ్చయ్య. ఈతకమ్మ చీరదంవల్ల ఎర్రబడిన చేతులు మండుతున్నాయి. చేతుల్లో రక్తం పేరుకొనుంది. ముఖంపై నల్లటి శరీరంపై చెమట బిందువులు దగధగా మెరుస్తున్నాయి. బుచ్చయ్యకు సమీపంలో వాకిట్లో కొడుకును కూర్చుండబెట్టి కంచుతలెలో రాత్రి మిగిలిన చలి గడుక వేసి కొడుకు ముందుంచింది మధునమ్మ. గుడిసెలో పొయ్యిమీదుంచిన గడుకెసరు 'సుయ్' మని పొంగుతుంది. "గడుకెసరు పొంగుతంది బిడ్డ. ఎసట్ల గడుక వోసత్త. గిది తిను. అని గుడిసె లోపలి కెళ్ళింది మధునమ్మ.

ఆరేళ్ళ పసివాడు రామయ్య తలెలో చేయిబెట్టి చలిగడుకను అటూ ఇటూ గెలుకుతున్నాడు. పాచిపోయిన వాసన 'గుప్'మని వస్తుంది. ఎర్రటి మిరపకారంతో గడుక కలిపి నోట్లో పెట్టుకోబోయాడు. ఎంత ప్రయత్నించినా అది లోపలకు పోవడం లేదు.

"అవ్వా! బువ్వంత ఆసనత్తంది. నేందిన- అన్నాడు రామయ్య.

ఎసట్లో గడుక పోసి తెడ్డుతో రుద్ది బయటకొస్తున్న మధునమ్మ కొడుకు మాటలు విని "పాసిపెయింది బిడ్డ. బువ్వుడుకెరాక ఆగుమంచేన్నేమొ ఆగపోతివి. ఎట్లనో నాలుగు బుక్కల్దిను. ఉడికినంక మల్లింత తిందువుగని" అని ఓ బుక్క- తీసి కొడుకు నోట్లో పెట్టబోయింది.

"నీయవ్వ నాకు పాసిపెయిందద్దు పో. నాకు మెతుకుల బువ్వే కావాలె" అని ముందటున్న తలెను (కంచు కంచంను) దూరం జరిపాడు.

"మనకు మెతుకుల బువ్వెట్ల దొరుకుద్ది బిడ్డ...ఇంక నాలుగొద్దులయితె యాకాశి పండుగత్తంది...పండుగనాడు తిందువు తియ్య..." అని కొడుకును బతిమిలాడింది మధునమ్మ.

"ఏమద్దు నాకిప్పుడే గావాలె పో" అని ముక్కువెంట చీమిడి కారుతుండగా ఏడ్వడం మొదలుబెట్టాడు రామయ్య.

మధునమ్మ రామయ్యను దగ్గరకు తీసుకొని కొంగుతో చీమిడి తుడిచింది. "ఏడ్వకు బిడ్డ ఏడ్వకు. నువ్వీ బువ్వదింటె నూకలు వెడుత" అని బుదగరించ సాగింది.

భార్యను కొడుకును గమనిస్తూ తాడు పేనుతున్న బుచ్చయ్య "గా పాసి పెయిన కూడాడెట్ల తింటడే. కొంచెమంతంబలుంటె పొయ్యి. కలుపుకొని తాగుతడు" అన్నాడు.

గుడిసెలోకెళ్ళి కడుముంతలున్న అంబలి తెచ్చి కొడుకు తలెలో పోసింది మధునమ్మ. తలెచుట్టూ ఝుయ్‌మని ఈగలు ముసురుతున్నాయి.

"ఈగెలు నాశినంగాను. ఏన్నుంచత్తయోకని పానం తీత్తన్నయి" అని చేత్తో అటూ ఇటూ ఊపి తలె రామయ్య నోట్లో బెట్టింది. గుటుక్కుంటూనే రామయ్య ఆ గడుకంబలి తాగి-

"మరి నాకు నూకలు వెడుతనంటివి గద పెట్టు" అన్నాడు తల్లితో.

గుడిసె లోపలికెళ్ళి ఎసుల(మట్టిపాత్ర)లో వున్న పిడికెడు నూకలు తెచ్చి రామయ్య అంగి జేబులో పోసింది మధునమ్మ. "బుక్కకుంట అయ్య సెప్పిన పన్జెయ్యి" అని అన్నం జూడడానికి లోపలికెళ్ళింది. జేబులో నూకలు పడ్డ తర్వాత బయట కురుకబోతున్న రామయ్యను పిలిచాడు బుచ్చయ్య.

"ఎట్టా ఉరుక వుచ్చుకుంటన్నవు? గీ తాడు జెప్పన పేనుడు గావాలె. పట్టు దొరింట్ల కట్టుదాళ్లు లెవ్వట. ఇచ్చిరావలె" అన్నాడు.

పోయేవాడల్లా తిరిగొచ్చి ఒక దిక్కు బుచ్చయ్య తాడు పేనుతుంటే మరో వైపు పట్టుకొని తండ్రి తింపుమన్నట్టు తింపుతున్నాడు రామయ్య. లేతచేతులు మంట మండుతున్నా తండ్రి చెప్పింది చేస్తున్నాడు. నోట్లోని నూకలు తినడం అయిపోగానే తాడు విడిచిపెట్టి ఒక చేత్తో అంగిజేబు పట్టుకొని మరో చేత్తో నూకలు తీసుకొని నోట్లో పోసుకోబోయాడు. తాడు పుం పదులయ్యింది. బుచ్చయ్యకు కోపమొచ్చింది.

"నీ కడుప్పాడుగాను కొంచెమాగరాదుర ఎటువోతన్నయి నూకలు? తాడు మంచిగ పట్టుకో" అని గద్దరించాడు.

చేతిలో నూకలు గబుక్కున నోట్లో పోసుకొని తాడందుకున్నాడు రామయ్య. బుచ్చయ్య గబగబా తాడు పేనుతున్నాడు. రామయ్య తండ్రితో సమానంగా తాడు తింపడానికి సతమస మవుతున్నాడు. ఉడికిన గడుక దించి మధునమ్మ వాకిట్లో కొచ్చింది.

"బువ్వయిపోయినాదె" పని చేస్తూనే అడిగాడు బుచ్చయ్య.

"గడుకు దికిండిగని పోసుక తాగుటానికేం లేదు" అంది మధునమ్మ:

"నిన్న నాల్గు రాముల్కాయలు (చిన్న టమాటలు) తెత్తిగాదె గవ్వింద లేవు..."

"ఏం బెట్టండాలె...ఒక్క బొట్టన్న నూనె లేదు-నూనె లేకుంటండుతెట్ల పాడయిదతి-?"

"నూనె లేకుంటె మానాయె ఉప్పుకార మేసుడుక వెట్టలేవు——"

"పురాగ తొలుపులకన్న లేకపోతె నోట్లోకెట్లపోతది. నీ మాటలుగని-,"

"అబ్బో దొర్సాని పద్దోలె మాట్లాడవత్తివేమె-? నూనె లేకుంటెన్నిసార్ల తిన్లేదు——కాయిపాయిగ తినన్నంటె మనం దొరలమామె——ఎట్లనో నాలుగు బుక్కలు నోట్లె పెట్టుకుంటయిపాయె-అట్టి తొక్కుతొనెంతని తినత్తది-? జెప్పనందుపో——దొరింటికి పొయ్యిరావాలె——" అన్నాడు బుచ్చయ్య.

"అవు-మొన్ననే దొర తాళ్ళు పంపుమని సెప్పంపిండు-" అని గుడిసె లోపలి కెళ్ళింది మధునమ్మ.

తాడు పేనడం పూర్తిగావస్తుంది. రామయ్యకు భలే బాధగా వుంది - పని వల్ల కలిగే బాధకంటె నూకలు బుక్కుకుంటూ స్నేహితులతో కలసి ఆడుకుందా మనుకుంటే తండ్రి ఆపిండని కోపంగా వుంది. బుచ్చయ్య చేతుల్లో రక్తం పేరుకుంది. రాముల్కాయల కూర పొయ్యిమీద పడేసి బయటకొచ్చింది మధునమ్మ.

"నువ్వాడుకోపో కొడుక. నేను మా పడుత" అని కొడుకు చేతిలోని తాడు తీసుకుంది. రామయ్య హుషారుగా బయటకు పరుగెత్తాడు.

"అవునయ్యా! పొల్లగాన్నిగూడ గీ "నల్ల మొకప్పనికే ఉంచుతవా-? సదువేత్తె సరుకారోల్లు పైసలిత్తండ్రట కద——ఈన్ని సదువేత్తామేంది-?" అని భర్త

దిక్కు ఆశగా చూసింది మధునమ్మ.

"నాగ్గూడ పోరన్ని సదువెయ్యన్ననే ఉందే-కని మన కెల్లుతాదే-?"

"ఎల్లకుంచేం జేత్తది? ఇంకొంచెం కట్ట పడుతావేంది-? పొల్లగానికి వాలుగచ్చిరాలు సెప్పిత్తె మొకం తెలివోలుంటది-గా సదువుల సంగతి మనకెరుక లేపాయె-దొర నడుగేమంటదో-?"

"నేం గూడ గదే అనుకుంటన్ననే-గీ తాడు పట్టుక పొయ్యి. గీ మాట దొర సెవ్వులేత్త-జెప్పునింత బువ్వ పెట్టు-" అని పేనడం పూర్తయిన తాడు చివర ముడివేసి చుట్టగా చుట్టాడు-వాకిట్లో వేసి ముండ్లు పోయేట్టుగా పీటతో రాశాడు...గుడిసె ప్రక్కనున్న కుండల్లోని నీళ్ళతో కాళ్ల కడుక్కున్నాడు—చేతులు రుమాలుకు తుడుచుకుంటూ గుడిసె లోపలికెళ్లాడు-గొంగడి ముద్దగా వేసికొని దానిపై కూర్చోబోయేసరికి గుడిసెలో ఓ మూలకు ఆరేసున్న ఎద్దు తోలు 'గుప్'మని వాసన కొట్టింది. "సేయవ్వ ఆసన హెచుగాను - ఇంట్ల నిలపరత్త లేదు-" అని దాన్ని బయటకు తీసుకెళ్ళి గుడిసె కప్పుపై ఆరేసాడు - మళ్ళీ లోపలికొచ్చి గొంగడిపై కూర్చున్నాడు-ఆసహనంగా అటూ ఇటు కదిలి

"జెప్పవెయ్యి బుచ్చి—" అని భార్యను తొందర పెట్టాడు.

"ఏమ్మాసేపటి గొణ్ణాదేవ్వ...గడియకాం లేదు గవ్వ రాకళ్లేదు..." అంటూ మధునమ్మ బుచ్చయ్య ముందో తలె బెట్టింది...గడుక కుండ తెచ్చి అతనికి దగ్గరగా బెట్టి గంటెతో తిప్పుకుంటుక గడుక తలెలో వేసింది — కసికెతో ఎర్రగా తయారయిన రాముల్కాయం కూర వేసింది. గడుక, కూర కలిపి ఓ ముద్ద నోట్లో బెట్టుకున్నారు బుచ్చయ్య-ఒక్క బొట్టు కూడా నూనె లేకుండా వండిన ఆ కూర ఎలాగో వుండి - బలవంతంగా కొంత తిన్నాడు—మిగతా అన్నం మిరపకాయ కారం కలుపుకొని తిన్నారు. మరింత వేయించుకొని.

"అంబలున్నాదె?" అన్నాడు.

"ఉన్నకాడికిప్పుడె పొల్లగానికి వోత్తి-ఇంకేడిది?" అంది మధునమ్మ.

"ఐతెమాయె తియ్యి" అని ఆ గడుకలో కొంత ఉప్పు వేసుకొని నీళ్లు పోసి కలిపాడు. గటగటా త్రాగాడు-మూతి రుమాలుకు తుడుచుకుంటూ బయట కొచ్చాడు-తాడు చేతిలో బట్టుకొని.

"ఇగనేం బోతన్ననే-" అన్నాడు బుచ్చయ్య.

"అచ్చేటప్పుడు దొర్సాన్ని కొంచెమంత సింతకాయ తొక్కడుక్కరా. మరిసిపోయేవు-పొల్లగాని సంగతి గూడడుగు-" అంది మధునమ్మ.

"సరె మా అడుక్కత్త-" అని బయలుదేరాడు బుచ్చయ్య.

* * * *

ఆలోచించుకుంటూ కొడుకు చదువు గూర్చి కలలు గంటూ నడుస్తున్నాడు బుచ్చయ్య. తన కొడుకు నెక్కరు, చొక్కా తొడుక్కొని చేతిలో పుస్తకాలతో ఠీవిగా బడికి నడుస్తున్నట్లు ఊహించుకుంటున్నాడు-తన కొడుకు చదువుకొని పెద్ద కులస్థుల పిల్లలతో సమానంగా తిరుగుతున్నట్లు, ఇంగ్లీషు భాష ధనాధన మాట్లాడుతున్నట్లు ఆలోచిస్తున్నాడు-తన కొడుకు చదువుకుంటే తన కష్టాలు గట్టెక్కుతాయని మురిసిపోతున్నాడు-రకరకాల స్వప్నాల్లో తేలిపోతూ పరధ్యానంగా నడుస్తున్న బుచ్చయ్య హడావిడిగా ఎదురొస్తున్న కృష్ణశాస్త్రిని గమనించలేదు... పూర్తిగా దగ్గరకొచ్చి ఠక్కీమని ఆగి వెనుకకు రెండడుగులేసి

"అప్రాచ్యపు ముండాకొడుక-కండ్లు కనపడుడు లేవుర-" అన్నాడు శాస్త్రి.

శాస్త్రి మాటలతో ఈ లోకంలోకొచ్చిన బుచ్చయ్య

"లేదయ్యగారు-నేను మీరచ్చేది సూల్లేదు-" అన్నాడు దూరం జరిగి.



"సరె పోరా పో — మీకు కండ్లు నెత్తిమీది కచ్చినయిరా–?" అని భుజమ్మీదున్న పంచెను దులిపి మళ్ళీ భుజమ్మీదేసుకొని ముందుకు పోయాడు.

బుచ్చయ్య ప్రక్కకు జరిగి ఒదిగి నిల్చున్నాడు–శాస్త్రి ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా ఆగి బుచ్చయ్యతో

"అరే బుచ్చిగా ఇటు రా..." అన్నాడు.

బుచ్చయ్య వెనుకకు తిరిగొచ్చి శాస్త్రికి కొంతదూరంలో నిల్చున్నాడు.

"ఇంట్ల అమ్మ(భార్య) చీపుర్లు లెవ్వని గోల పెడుతంది. రెండు కట్టుకొచ్చి రేపింట్లియ్యి–" అన్నాడు.

"మా ఇత్తగని అయ్యగారు! ఇదువరకిచ్చిన రొండు సీపుర్ల పైసలింకియ్యక పోతిరి–మేమెట్ల బతుకాలె బాంచెను–" అన్నాడు బుచ్చయ్య.

"వెధవ. అవసరమొస్తే పంచాంగం చూసి చెప్పనార–బ్రాహ్మని కిచ్చింది పోతాదిర–" అన్నాడు శాస్త్రి.

"నేనేం పనులు సేత్తనని పంచాంగం సూపిచ్చుకోవాలె అయ్యగారు! గా పైసలిత్తె నూనె బొట్టన్న తెచ్చుకుంట–" అన్నాడు బుచ్చయ్య.

"ఎప్పుడూ దరిద్రమే వెధవలకు–రేపు రెండు చీపుర్లు తీసుకెళ్ళి అమ్మ నడుగు...నాలుగు చీపుర్ల పైసలిస్తది–" అన్నాడు శాస్త్రి.

"సరె రేపు మా ఇచ్చత్త అయ్యగారు–" అని కదిలాడు బుచ్చయ్య.

'అల్చేమయితంది–గీ బావనయినె దొరికిచ్చుకొని సోది జెప్పవట్టె. ఇత్త ననుడే కని ఎప్పుడొక్క కొత్తన్న ఇయ్యకపాయె–మంత్రాల్జదివి పదులకు పదులు దొబ్బుతడుగని, కట్టపడి సేతులన్ని మండంగ సీపుర్లు గట్టిత్తె పుక్కానికే ఇయ్య న్నాయె–నీ యవ్వ పెద్దొళ్ళకెంతున్న సాలది'

తనలో తానే గొణుక్కుంటు కొడుకు చదువు గూర్చి దొర అభిప్రాయం తెలుసుకోవాలని అనుకుంటూ దొర ఇల్లు సమీపించాడు బుచ్చయ్య.

పాటకుల లోపల పెద్దరువాజ బయట పడకకుర్చీలో కూర్చొని సిగరెట్ తాగుతూ హాయిననుభవిస్తున్నాడు సుధాకర్‌రావ్ దొర...పాటకుల దగ్గర నిల్చొని తాడు క్రింద పడేసి తలమీది రుమాలు తీసి చేతిలో పట్టుకొని.

"దండాలు బాంచెను–" అన్నాడు బుచ్చయ్య.

దొర బుచ్చయ్యదిక్కు చూపు నిలిపి ప్రతినమస్కారం చేయకుండానే "బుచ్చిగా కావుర మచ్చినాదిర–? గిప్పుడార నువ్వు తాడు దెచ్చేది–" అన్నాడు సిగరెట్ దమ్ము గట్టిగా పీల్చుతూ సుధాకర్‌రావ్.

"మీరు సెప్పంగనే ఈతకమ్మ కురుకితి–నార సీరితి–పేనుకొని అచ్చె టాల్లకు రొండ్రోజులాయె బాంచెను–అల్చేమేడ జేత్తి" వినయంగా అన్నాడు బుచ్చయ్య.

"అడిగిందానికేదోటి సెప్పుతవ్రా–సరెగని ఆ తాడు లోపలాకిట్లో పడేసి ఇంటెనుకో తుమ్మ మొద్దుంది–ఎనుకనుంచిపొయ్యి పలుగ్గొట్టు పో–' అన్నాడు సుధాకర్ రావ్.

"మా పలగ్గొడుతగని దొర ఒక్క మాటడుగల్ననుకుంటున్న–" నీళ్లు నములుతూ అన్నాడు బుచ్చయ్య.

"ఏం మాటరో అడుగడుగు–" అన్నాడు దొర.

"దొరా! నేనంటె సిన్నప్పట్నుంచి తాళ్ళు పేనుకుంట, సెప్పులు కుట్టు కుంట. కూలిపనులు జేసుకుంట బతుక వడితి—పోంగ పోంగ మిగిలొన్నడు నాకుగా రామిగాడొక్కడేనాయె. గానికి నాలుగచ్చిరాలు నేరిపియ్యాలనుకుంటన్న. పెద్దొల్లు మీ సెవునేసి మీ దీవెన్లు పొందన్నని—" అన్నాడు బుచ్చయ్య.

సుధాకర్‌రావు వినగూడని మాటలు విన్నవాడిలా ముఖం బెట్టాడు. చేతిలోని సిగరెట్ పీక పారేసాడు.

'కూలి వెధవలు కూడా చదువుతే మా పనులెవరు చేయాలి. వీన్నిఆలోచన నుండి విరమింప జెయ్యాలి–' తనలో తానే అనుకున్నాడు.

"వారి బుచ్చిగా–నీకెవ్వర్రా గీ మాటలు సెప్పిండ్? చదువుకొని రాజ్జేలేలు త్నార నీ కొడుకు—" అన్నాడు.

"గది గాద్దొర–ఇయ్యాల్ల రేపన్ని కులాలోల్లు సదువుకుంటండ్రు గద–"

"నిజమేకని సదువులంటేందనుకుంటున్నవ్–అట్లగనే ఐతాదిరా–"

"ఎట్లనన్న కట్టపడుత బాంచెను–"

"నువ్వు, నీ పెండ్లాం పనిసేసుకుంట బతుకుత లేరార? పోరనికి పుస్తకా లకు, ఫీసులకు, బట్టలకు పైసలేన్నుంచి తెత్తవుర? పిచ్చిపిచ్చి ఆలోచన్లు పెట్టు కోకు–" గదమాయించినట్టుగా అన్నాడు దొర.

"అరిజనులకు సర్కారోల్లు సదువుకుంటానికి పైసలిత్తండ్రట గద దొర–గవ్వీటితోని సదువు కోరాద–" అన్నాడు బుచ్చయ్య.

దొర బుచ్చయ్య మాటలకు బిగ్గరగా నవ్వి

"గా పైసల్తోనేమయితదిర–అవ్విగూడ అందరికత్త యనుకుంటన్నవా–? అచ్చినా అవ్వేం మొదలయితయి–? చదపంటె మాటలనుకుంటన్నావుర? కయికిలో గంబిలో సేసుకుంటె ఎటువంటి బట్టలయిన కట్టుకోవచ్చు. బడికిపోయే పిల్లలకు మంచి మంచి బట్టలు పట్టియ్యన్నాయె–అంగి లాగులు మంచిగ లేకుంటె ఇజ్జద్దీత్తరు–మల్ల పుస్తకాలకు పైసలు గావన్నాయె. బడికి పొయ్యేటోడు ఇంట్ల పని వినడు. చేతికొచ్చిన పోరన్ని బడికి తోలుతె నీకెట్ల ఎల్లుతదో చెప్పు–" అన్నాడు.

అతని మాటలు వింటూ ఆలోచనలో పడ్డాడు బుచ్చయ్య.

అదే సమయమని మళ్ళీ చెప్పడం మొదలుపెట్టాడు సుధాకర్‌రావ్.

"వారి బుచ్చిగా! నీ పోరన్ని ఇరుసకు పాలేరుంచితివాంటె వేన్నీళ్ళకు చన్నీళ్లోలె నీకు తోడుంటడి—గా చిన్నపోరన్ని ఎవ్వలుంచు కుంటరనుకోకు–నాకే వుంచు. వాడే గొడ్లతోని పోతడు. చదువు సంగతి మర్చిపోయి రేపట్నుంచాన్ని పనికి దోలు–"

దొర మాటలు విని "సరె దొర" అని సమాధానమేం చెప్పకుండానే కట్టెలు కొట్టడానికై ఇంటి వెనుకకు వెళ్ళాడు బుచ్చయ్య. మధ్యాహ్నం దాటే వరకూ కట్టెలు కొట్టి చెమట కంపుతో వాకిట్లో నిల్చొని "దొర్సానీ" అని పిలిచాడు, లోపట్నుంచి దొర భార్య బయటకొచ్చి మురికిగా వున్న పంచెతో చెమట కంపుతో వున్న బుచ్చయ్యను అసహ్యంగా చూసింది. "ఏం గావాల్రా?" అడిగింది ముఖం చిట్లించి.

"దొరుసాని కొంచెమంత చింతకాయ తొక్కు పెట్టుండ్రి – నోరంతెట్లనో వుంది–" అన్నాడు దీనంగా.

"మొన్ననే, పేడితిగాదుర మామిడికాయ తొక్కు. బరుకతి దక్కొ ముండ కొడుకులు" అని తిట్టుకుంటూ లోపలి కెళ్ళింది–ఓ బాదామాకులో చింతకాయ తొక్కు పెట్టుకొచ్చి చేతులు చాచుకొని నిల్చున్న బుచ్చియ్య చేతుల్లో పైనుంచి వేసింది. అది కళ్ళకద్దుకొని "పోతన్న దొర్సానీ" అని చెప్పి ఇంటిదారి పట్టాడు బుచ్చెయ్య. ఇంటికెళ్ళి స్నానంచేసి గుడిసెలో నులకమంచం వాల్చుకొని పడుకొని ఆలోచనలో పడ్డాడు. మొదట్నుంచి దొరనెంత నమ్మినా కొడుకు చదువు విష యంలో అతని మాటలు సరియైనవిగా తోచడం లేదు బుచ్చయ్యకు. రకరకాలుగా ఆలోచించాడు. తెక్కలు ముక్కలు చేసుకొనైనా సరె కొడుకును చదివించడానికే నిర్ణయించుకొన్నాడు. తన ఈ గమ్యంలో ఎన్ని అడ్డంకులెదురైనా ఎదుర్కోవా లనుకొన్నాడు. ఆడుకోవడానికెళ్ళి ఇంట్లో కొచ్చిన కొడుకును ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు.

పట్టెమంచంలో పడుకుని ఇంటి పైకప్పు దిక్కు చూస్తున్న బుచ్చయ్యకు పాతికేళ్ళ క్రితం కొడుకు చదువు విషయమై తాను నిర్ణయించుకొన్న రోజు

# జీవిత పరమార్థం

మాన్ ఈజ్ నాట్ మేడ్ టు అండర్ స్టాండ్ లయిఫ్
బట్ టు లివ్ ఇట్

సాంతాయన.

మనోహిత శకలం మీది నీటిపొర
మనుగడను చుట్టు కొన్న దుఃఖపు తెర
ఏ మార్మిక కవితా కరాంగుళులతో తుడిచినా పోదు
ఏతాత్త్విక చింతనల చేతులతో తొలగించినా పోదు
కలల రంపప్పోట్టుమ ఎంత దట్టంగా అద్దినా
కరిగి పోక తప్పదు గడ్డకట్టిన బతుకు
అనుభవాల కణాలు అను క్షణం తొణికినా
అంచుల దాకా నిత్యం ఉంటుంది ఆశానీరం
ఎంత ఆలోచించినా అవగాహనకాదు
ఎంత విశ్లేషించినా అనుభూతికి రాదు
సిద్ధాంతాలు ఏవైనా దృక్పథాలు వేరైనా
జీవిత పరమార్థం మాత్రం జీవించడమే

# వెన్నెల స్నానం

ఉలిపొర కాగితం లాంటి
తెలిమబ్బు తెర లోంచి
జారి పడుతుంది చీకటి టబ్ లోకి
చందనపు సబ్బు లాంటి శశి బింబం
ఆకాశపు నీలోదకాలమీద
అతి సుతారంగా తేలుతుంది
వెలుగుల తరగ
వెన్నెల నురగ
వెండి బెలూనులాగ

అప్పుడు
కలల్నీ కలతల్నీ విడిచి
వలపుల్నీ వాంఛల్నీ తుడిచి
బరువుల్నీ బాధ్యతల్నీ మరచి
ఆలోచనల్నీ అనుభూతుల్నీ చెరిపి
నా అంతరంగం వింతగా
స్నానం చేస్తుంది నగ్నంగా
వెన్నెట్లో.

శ్రీ కె. దినకర్

# చెప్పులు

నా చెప్పులు కరుస్తున్నాయి!
ఏదేదో అరుస్తున్నాయి!
"ఎందుకు మమ్మల్ని అణగ దొక్కుతావ్?
ఎంత కాలం మమ్మల్ని అణచి ఉంచుతావ్?
నువు వెళ్ళేదారి మంచిది కాదు
నీ కాళ్ళలో దిగబడ వలసిన ముళ్ళు
మమ్మల్ని గాయపరుస్తున్నాయి
నీ బాధను మేము సహిస్తున్నాం!
బాధ మాకు, సౌకర్యం నీకు!
ఇది మేము సహించం,
అందుకే అరుస్తున్నాం, నిన్ను కరుస్తున్నాం!"
కొత్త చెప్పులు కదూ అవి కరుస్తాయి!
వాటిని ఇంకా అణగదొక్కాను.
కొంత కాలానికి అవి కరవడం మానేశాయి.
ఇప్పుడు అవి కరవవు
హక్కుల గురించి అరివవు
ఇక అవి మహా అయితే 'కిర్రు' మని మూల్గుతాయి
తమని వదిలేయమని నన్ను దీనంగా వేడుతాయి

శ్రీ షేక్ మహమ్మద్ అలీ

జ్ఞాపకం వచ్చింది. గత జీవితపు పుటల్లో మనసు విహరించింద. కొడుకు చదువు కొరకై తాను రాత్రింబవళ్లు విశ్రాంతి లేకుండా పనిచేసాడు. అనుకున్నది సాధించాడు. కొడుకునో మంచి ఉద్యోగిని చేసాడు. తాను పడ్డ కష్టాలకు ఫలితంగా కొడుకు కూడా పోకిరీ వేషాలెయ్యకుండా కష్టపడి చదువుకున్నాడు. తన కలలకు ప్రతిరూపంగా నిలిచాడు. తన కష్టాలను గట్టెక్కించాడు. తామిప్పుడు గుడిసెకు బదులు పెంకుటింట్లో నివసిస్తున్నారు. మాసికలు పడ్డ పాత మురికిబట్టలకు బదులు శుభ్రమైన బట్టలేసుకుంటున్నారు. ఉద్యోగమొచ్చింతర్వాత కొడుకు రెక్కలొచ్చిన పక్షిలా ఎగిరిపోకుండా తమకు దిక్కుగా ఉన్నాడు. బుచ్చయ్యకు తానారోజు తీసుకున్న నిర్ణయంపై ఎంతో గర్వంగానూ, సంతోషంగానూ వుంది.

ఊరిజనం తననిదివరకు బుచ్చిగా అని మాత్రమే పిలిచే వారిప్పుడు బుచ్చయ్యని పిలుస్తున్నారు. భార్యను మదినీ అని తప్ప పిలువని వాళ్ళు కూడా 'మధునమ్మ' అని పిలుస్తున్నారు. రారా, పోరా అని బూతు మాటలతో తప్ప పిలువని దొరలాంటి వాళ్లు కూడా అలా పిలువడం లేదు. తమ మురికిబట్టలు తమను చూస్తూ అసహ్యించుకునేవాళ్లు దూరం దూరం జరిగే వాళ్ళలో కొంత మార్పు వచ్చింది. ఊరి ప్రజల్లో వచ్చిన ఈ మార్పుకు ఆశ్చర్యపోతున్నాడు బుచ్చయ్య. తన కొడుకు మంచి ఉద్యోగంలో వుండి తన ఆర్థిక పరిస్థితి కొంత మెరుగు పడ్డంత మాత్రాన ప్రజల్లో తమపట్ల వచ్చిన మార్పులోని కిటుకు అతని కర్థం కావటం లేదు - రెండు మూడేళ్లుగా తీరిక దొరికినప్పుడల్లా అతడు తీవ్రంగా ఆలోచిస్తూనే వున్నాడు.

ఆర్థిక పరిస్థితి మంచిగుంటే, మంచి స్థితిలో వుండే ఏ కులంవాడైనా ఈ సంఘంలో కొంతవరకైనా గౌరవపాత్రుడవుతాడని అతని కిప్పుడిప్పుడే అర్థమవుతుంది. ఈ దేశంలోని చాలా రుగ్మతలకు ఆర్థిక అసమానతలే కారణమన్న విషయం ఎంత నిరక్షరాస్యుడైనా బుచ్చయ్య తన జీవితానుభవాలద్వారా తెలుసుకుంటున్నాడు.

దీర్ఘాలోచనామగ్నుడై యున్న బుచ్చయ్య ఇంటిముందు స్కూటరాపి కోడలుతో ఇంట్లోకొస్తున్న కొడుకును చూసి ఈ లోకంలో కొచ్చాడు. కొడుకు కోడలు దిక్కు గర్వంగా చూసాడు.